కర్నూలు | నంద్యాల వార్త

8 నవంబర్ 2022 మంగళవారం పేజీలు 4

మహనీయుల విగ్రహ అవిష్కరణలో మంత్రి రోజా..

శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్07, ప్రభాతవార్త : జాతిపిత మహాత్మాగాంధీ,అమరజీవి పోట్టి శ్రీరాములు విగ్రహాల అవిష్కరణ సోమవారం నాడు శ్రీశైలం ప్రాజెక్టుకాలనీ మర ్చంట్ అసోసియేన్ ఆధ్యక్షులు తెలనాకుల సత్యనారయణ,ప్రదానకార్యదర్శి చిన్ని శ్రీనివాసరావు, కోశాదికారి కల్వ శ్రీనివాసులు వారి ఆధ్వార్యంలో అవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంను ముఖ్య అతిదులుగా ఏపి రా ష్ట్ర పర్యటక,సాంస్కృతిక,క్రీడల మరియు యువజన సరి ్వసుల శాఖ మంత్రివర్యులు ఆర్కే రోజా,శ్రీశైలం నియేజకవర్గం శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డి ఇరువురు ముఖ్య అతిదులు మహనీయుల విగ్రహాలను అవిష్కరించారు. ముందుగా మంత్రివర్యులకు, శాసన సభ్యులకు కాలనీలో గల రింగుపార్కు సెంటర్ నుండి పెద్ద ఎత్తున స్థానికులు ఘన స్వాగతం పలికి ర్యాలిని నిర్వహించారు. ఈ

2లో

నేపథ్యాంలోనే శ్రీశైలంప్రాజెక్టు కాలనీ మర్చంట్ అసోసియేన్ ప్రముఖులు,మహిళమండలి సభ్యులు మంత్రి ఆర్కే రోజాను,ఏమే ్మల్య్ శిల్పాచక్రపాణిరెడ్డిని పూలమాలలతో, శాలువలతో, చిత్రపటాలతో ఘనంగా సత్కరించారు.

"చాంద్రమానం ప్రకారం ఎనిమిదో మాసంగా భక్తులకు కొంగు బంగారంగా కార్తీకం విరాజిల్లుతున్నది.. సకల చరాచర జగత్తును వృద్ధిచేసే లక్ష్మిపతి.. లయం చేసే శంకరుడు ఏకోన్ముక్తులై జీవజాలాన్ని ఆదుకునే గొప్ప మాసం కార్తీకం.. శివకేశవులను ఏకకాలంలో కొలిస్తే ముక్తిని పొందేందుకు కార్తీకం గొప్ప వరం.. చంద్రుడు కృత్తిక నక్షత్రం సమీపాన సంచరిస్తాడు.. అందుకే దీనికి కార్తీకమాసం అనే పేరు వచ్చింది.. ఏ మాసానికి లేని విశిష్టత దీనికి ఉంటుంది.. ఈ మాసంలో చేసిన పూజలు, దాన,ధర్మాలు, దీపారాధన, పురాణశ్రవణంతో జన్మజన్మాల పాపాలు హరిస్తాయని ప్రతీతి.. అలాంటి మాసంలో వచ్చే పండుగ కార్తీక పౌర్ణమి.. దీనినే కైశిక, వైకుంఠ పౌర్ణమి అని పిలుస్తారని పండితులు తెలుపుతున్నారు"..

కోసిగి, ప్రభాతవార్త :

• వివరాలు 2లో

కార్తీక పౌర్ణమి.. సకల పాపహారణి..!

- నేడు పౌర్ణమి పూజలు.. మార్మోగునున్న వేదమంత్రాలు.. - ముస్తాబైన శివకేశవ ఆలయాలు.. - పూజలకు పాక్షిక చంద్రగ్రహణం ప్రభావం..

లక్షదీపోత్సవం - పుష్కరిణి హరతి..!

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్07,ప్రభాతవార్త : శ్రీశైలక్షేత్రంలో కార్తిక రెండవ సోమవారం సందర్భంగా పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సవం మరియు పుష్కరిణిహరతిని నిర్వహించడం జరిగింది. లోక కల్యాణం కొసం ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కార్తికమాసంలో ప్రతి సోమవారం (మొత్తం 4 సోమవారాలు) ఈ కార్యక్రమాలు జరిపించబడుతాయి.

లక్షదీపోత్సవ: ఈ దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణి ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది. కార్తికమాసంలో దీపారాధనకు ఎంతో ప్రాముఖ్యముంది. ఈ మాసంలో దీపారాధననే కాకుండా దీపదర్శనం కూడా ఎంతో పుణ్యదాయకమని పురాణాలు చెబుతున్నాయి. కార్తిక దీపదర్శన వలన జాతిబేదం లేకుండా మానవులందరికి,ఇంకా పక్షులు, కీటాకాలు, జలచరాలు మొదలైన వాటికి,ఇంకా వృక్షాలను కూడా పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతారు.

పుష్కరిణి హరతి,దశవిధ హరతులు: కార్తిక సోమవారం సందర్భంగా సాయంత్రం గం.7.00ల నుండి ముందుగా

శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణికి దశవిధ హరతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడ్డాయి. కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హరతులను ఇవ్వడం జరిగింది.

కార్తిక శోభతో..

శ్రీగిరిక్షేత్రం..!

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్07, ప్రభాతవార్త : శ్రీగిరి మహాపుణ్యక్షేత్రం కార్తిక శోభతో భక్తుల సందడితో విరాజిల్లుతుంది. కార్తికమాసంలో రెండవ సోమవారమున భక్తులు వేకువజామున నుండే ఆలయాన్ని సందర్శిస్తున్నారు.

సిబ్బందికి ప్రత్యేక విధులు: భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించే ందుకై దేవస్థానం పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లును,ఆర్జితసేవ క్యూలైన్లను ఆలయ ప్రాంగాణాన్ని పరిశీలిస్తు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

దర్శనం ఏర్పాట్లు: కార్తికమాసంలో ప్రభుత్వసెలవుదినాలు కార్తిక సోమవారాలు మరియు కార్తికా పౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది. వేకువజామున గం.3.00 లకు ఆలయ ద్వారాలు తెరచి, ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడ్డాయి. అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి. ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించ బడుతుంది. ఈ రద్దిరోజులలో సామూహిక అభిషేక సేవాకర్తలకు కూడా అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అదే విధంగా రద్దిరోజులలో గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడు తాయి. ఉదయాస్తమానసేవ మరియు

ప్రదోశకాలసేవకర్తలకు మాత్రం ఆయా సేవలని ్నంటిని జరిపించే అవకాశం కల్పించబడింది. ఈ సేవలకు పరిమితంగానే అనగా రోజుకు ఒక్కొక్క సేవకు 6 టికేట్లు మాత్రమే ఇస్తున్న కారణంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

క్యూలైన్లలో అల్పాహారం: కార్తికమాసమంతా క్యూకాంప్లేక్స్‌లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం,బిస్కెట్లు మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి. అదే విధంగా ఉదయం వేళలలో పాలు కూడా అందజేయబడుతున్నాయి.

కార్తికదీపోత్సవం: భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడ శివవీది మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

అన్నప్రసాదాల వితరణ: భక్తులకు అన్నదాన భవనంలో ఉదయం 10.30 నుండి 03.30 గంటల వరకు అన్నప్రసాదాల వితరణ చేయబడుతాయి. సాయంత్రం గం.6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతాయి. క్యూకాంప్లేక్సు లో దర్శనానికి వేచి ఉండే భక్తులకు మంచినీరు,బిస్కెట్లు,అల్పాహారం అందజేయబడుతున్నాయి. రద్దిరోజుల్లో ఉధయం వేళలో క్యూకాంప్లేలో వేడిపాలను కూడా అందజేయడం జరుగుతుంది.

లడ్డుప్రసాదాలు: కార్తికమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యాలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం 9 కౌంటర్లు ద్వారా ఈ లడ్డు ప్రసాదాలు విక్రయించబడుతున్నాయి.

నిరుపయోగంగా ఉన్న కళ్యాణమండపాలను పునరుద్ధరిస్తాం

- యాగంటిలో టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ
- భూమిపూజలో పాల్గొన్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,టీటీడీ ఈవో ధర్మారెడ్డి
- యాగంటిలో రూ.3కోట్లతో కళ్యాణ మండపం
- 30ఏళ్లనాటి కల నేటికి నెరవేరింది- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

2లో

బనగానపల్లె,నవంబర్7,ప్రభాతవార్త: రాయలసీమ జిల్లాల్లో నిరుపయోగంగా ఉన్న టీటీడీ కళ్యాణ మండపాలను పునరుద్ధరించే ఒక మహోత్తర కార్యక్రమాన్ని టీటీడీ చేపట్టిందని టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి దేవస్థానంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సొంత స్థలంలో టీటీడీ ఆధ్వర్యంలో రూ.3కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మించ ్దలపెట్టిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన సతీసమేతంగా పాల్గొన్నారు. టీటీడీ నిర్మించనున్న కళ్యాణ మండపానికి టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి,కాటసాని రామిరెడ్డి,హఫీజ్ ఖాన్,కర్నూలు నగర మేయర్ బి.వై. రామయ్య, యాడ్స్ చైర్మన్ కాటసాని ఉమామహేశ్వరమ్మ, కాటసాని నరసింహారడ్డి,టీటీడీ ఈవో ధర్మారెడ్డి,జేఈవో సదా భార్గవి,ఎస్వీబీసీ ఈవో షణ్ముఖ కుమార్,ఎస్ఈ జగదీశ్వరరెడ్డి,వీజీవో మనోహర్, శ్వేత,డైరెక్టర్ ప్రశాంతి,కాటసాని తిరుపాల్‌రెడ్డి,యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,ప్రముఖ పారి ్రామికవేత్త, యాగంటి ఆలయ మాజీ చైర్మన్ దొనపాటి యాగంటిరెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో మారుమూల ప్రాంతాల్లో ఇదివరకు ఉన్న టీటీడీ కళ్యాణ మండపాలను తిరిగి ఉపయోగంలోకి వచ్చేలా మరమ్మతులు చేపడుతున్నామని ఆయన అన్నారు.

దేశరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం - టి. జి. వెంకటేష్

కర్నూలు, నవంబర్ 7, ప్రభాతవార్త : దేశరక్షణలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని మాజీ రాజ్యసభ సబ్యుడు టి. జి. వెంకటేష్ అన్నారు. విద్యార్థి దశ నుంచే దేశాన్ని కాపాడుకోవాలనే పట్టుదల అలవర్చుకోవడం వల్ల మనదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా మారుతుందని ఆయన అన్నారు. కర్నూలు నగర శివార్లలోని బి. తాండ్రపాడులో సైనిక్ స్కూల్ శిక్షణ కోసం ఏర్పాటు చేసిన జెనిత్ కోచింగ్ సెంటర్ ను ఆయన ఇవాళ ప్రారంభించారు. ఈ సందర్భంగా టి. జి. వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులుగా ఉన్నపుడే జీవితంలో ఎత్తుపల్లాల గురించి

తెలుసుకోవడానికి సైనిక్, మిలిటరీ స్కూళ్ళు దొహదపడతాయని అన్నారు. విద్యార్థులకు సైనిక్ స్కూల్ శిక్షణ ఇవ్వడానికి అన్ని సౌకర్యాలతో కోచింగ్ సెంటర్ ను ప్రారంభించడం అభినందనీయమని చెప్పారు. సంస్థ చైర్మన్ ఎన్వీ ఖాన్ మాట్లాడుతూ తమ సంస్థలో సైనిక్ స్కూల్, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్, నవోదయ, గురుకుల స్కూళ్లలో ప్రవేశాలకు బాల, బాలికలకు అత్యున్నత శిక్షణతో పాటు వేర్వేరుగా హాస్టల్ వసతి కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికి తమ కోచింగ్ సెంటర్ లోనే యోగా, మెడిటేషన్ శిక్షణ కూడా ఇస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సతీష్ కుమార్, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు శాశ్వత ప్రాతిపదికపై పరిష్కరించాలి..

- వార్తపత్రికల్లో వచ్చిన వ్యతిరేక కథనాలకు స్పందించండి : స్పందనలో జిల్లా కలెక్టరు

నంద్యాల, నవంబరు 07, ప్రభాతవార్త: స్పందన సమస్యలపై సత్వరమే పరిష్కరించి పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ జిల్లా అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం జాయింట్ కలెక్టరు నారుపురెడ్డి మౌర్యతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టరు మాట్లాడుతూ స ్పందనలో స్వీకరించిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్‌లో అధికంగా ఉన్నాయని వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులను అదేశించారు. అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో సమస్యలు మళ్లి మళ్లి పునరావృతం అవుతున్నాయని పేర్కొన్నారు. స్పందన కార్యక్రమంకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేస్థాయిలో ఖచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు. వార్తపత్రికల్లో ప్రతిరోజు వచ్చే వ్యతిరేక వార్తలపై వెంటనే స్పందించి ఏరోజుకారోజు యాక్షన్‌టెకెన్ రిపోర్టుతో పాటు రీజాయిందర్లు పంపాలని కలెక్టరు అధికారులను అదేశించారు. ప్రజాసమస్యల పరిష్కారం కొన్ని వినతులు గడివేముల మండలం బుజూనూరు నివాసి రఘుమాధవరెడ్డి తాను కాలనీలో లింకురోడ్లు వేశానని రూ.4 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఇప్పించాలని కోరారు. డోన్ మండలం వెంకటనాయుని గ్రామ సర్వేనం.296/2లో గత 12 సంవత ్సరాల క్రితం ప్లాట్లు కొని రిజిష్టర్ చేయించుకున్నానని కొంతమంది వాటిని తొలగించి 1బి, అడంగల్‌లో పేరుమార్చుకొని దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామస్థులు సర్వేనం.32/2లో పూర్వం శ్మశానవాటిక, దేవాలయాలు ఉన్నాయని కొంతమంది

వాటిని అక్రమించుకొని నాపరాళ్ళ గనులు చేస్తున్నారని ఫిర్యాదుచేశారు. ఈకార్యక్రమంలో 257 మంది అర్జీదారులు తమ సమస్యలపై కలెక్టరు, జాయింట్ కలెక్టరుకు దరఖాస్తులు సమర్పించారు. వాటన్నింటిని వెంటనే పరిష్కరించాని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు ఎండార్స్ చేశారు. సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో..

మహానంది క్షేత్రం..!

మహానంది, నవంబరు 07, ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రం శివనామస్మరణతో మారుమోగింది. కార్తీకమాసం రెండవ సోమవారం సంద ్రర్భంగా క్షేత్రానికి వేకువజాము నుండే భక్తులు అధికసంఖ్యలో తరలివస్తున్నారు. స్వామి అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో వేచి వుండి స్వామివారిని దర్శించుకొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. జ్వాలాతోరణ: మహానంది క్షేత్రంలో కార్తీక రెండవ సోమవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా సాయంకాలం జ్వాలాతోరణం, కోటిదీపోత్సవం అత్యంతవైభవంగా అశేషజనవాహిని మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలమ ముందు గర్భాలంలోని అఖండపూజచేసి అందులోని జ్యోతిని స్వీకరించి ప్రదక్షణగా కోనేరువద్దకు వచ్చిన నదీహారతి అనంతరం ఉత్సవమూర్తులతో రాజగోపురానికి వస్తు శా స్త్రోక్తంగా జ్వాలాతోరణం వెలగించినట్లు ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీజీ సతీమణి ప్రత్యేక పూజలు

కర్నూలు, నవంబర్ 7, ప్రభాతవార్త : కర్నూలు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని స్థానిక సంకల్ బాగ్ నందు ఉన్న శ్రీ హరిహర క్షేతంలో టీజీ సతీమణి రాజ్యలక్ష్మి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదంపండితుల మంత్రోచరణల మధ్య జ్వాల తోరణాన్ని టీజీ వెంకటేష్ సతీమణి టీజీ రాజ్యలక్ష్మి వెలిగించారు. ఈమెతో పాటు మహిళలు ఈ కార్తీక దిపోత్సవం పూజలో పాలల్గొన్నారు..

కార్తీక పౌర్ణమి.. సకల పాపహరిణి..

(మొదటి పేజీ తరువాయి)

కార్తీకమాసం చరిత్ర: ఒకసారి కార్తీకమాసం చరిత్రను పురాణాల ప్రకారం తిరిగేస్తే.. మహాశివుడి దేహంలో సగభాగం(వామభాగం) ఉండాలని పార్వతి పరమశివుడిని కోరుకుంటుంది.. అందుకు కఠిన తపస్సు చేస్తుంది..పార్వతి తపస్సును మెచ్చిన శివుడు కరుత్తిక నక్షత్రం రోజున పర్వతాగ్రాన ఉవ్వెత్తు మంటలు సృష్టించి గిరి ప్రదక్షిణాలు చేయాలని పార్వతికి సూచిస్తాడు.. ప్రదక్షిణలు పూర్తి అయ్యాక తన దేహంలో పార్వతిని నిలుపుకుని అర్ధనారీశ్వరుడుగా పౌర్ణమి రోజున అవతరిస్తాడు.. అర్ధనారీశ్వరుడి రూపంలో శివుడిని కొలిచిన వారికి సకల పాపాలు తొలిగి ఐదోతనం కలకాలం నిలబడుతుందన్నది భక్తుల నమ్మకం..కృత్తిక, పౌర్ణమిరెండు ఒకేనాడు వస్తాయి కాబట్టి కార్తీక పౌర్ణమిగా ప్రసిద్ధమైంది.. చంద్రుడు పరిపూర్ణంగా దర్శనమిచ్చే రోజు కార్తీకపౌర్ణమి.. చంద్రుడు పూర్ణంగా ఉన్నరోజు పూజలు చేస్తే సకల సంపదలు కలుగుతాయన్నది భక్తుల విశ్వాసం..

కార్తీకపౌర్ణమి వ్రతం: సంవత్సర కాలంలో ఉన్న ప్రతి నెలలో ఏదో ఒక వ్రతం నిర్వహించడం హిందువుల ఆనవాయితీ.. అన్నింటి కంటే కార్తీక వ్రతం ఎంతో గొప్పదని పురాణాలు చెబుతున్నాయని పండితులు వివరిస్తున్నారు.. బలి చక్రవర్తికి ఓ సందర్భంలో శరీరమంతటా మంటలు పుట్టాయట.. కార్తీక మాసాన శివకేశవులను ఆరాధించి కార్తీకపౌర్ణమి వ్రతాన్ని ఆచరించాలని ప్రత్యేక పురోహితులు సూచించారట..దీంతో బలి చక్రవర్తి ఈ వ్రతాన్ని ఆచరించిన తరువాత మంటలు పూర్తిగా తగ్గిపోయాయట.. అప్పటి నుంచే కార్తీక పౌర్ణమి వ్రతం ఆచరణలోకి వచ్చిందని పురాణాల ప్రతీతి..

లక్ష్మిదేవి కటాక్షం కోసమే దీపం: ఈ కార్తీక మాసంలో ఇంటి ముందు దీపాన్ని వెలిగిస్తే లక్ష్మికటాక్షం కలుగుతుందన్నది నానుడి.. కార్తీకమాసం సందర్భంగా శివాలయంలో ఉసిరి కాయపైన ఒత్తులు వెలిగించి ఆవు నెయ్యి, నువ్వుల నూనె, అవిశెనూనెతో దీపాలు వెలిగిస్తే ఎంతో పుణ్యం వస్తుందని తెలుపుతున్నారు.. పౌర్ణమి రోజున అరటి దొప్పలపై లేదా ఆకు మీద దీపాన్ని వెలిగించి నదిలో వదిలితే శుభం కలుగుతుందన్నది మహిళల ప్రగాఢ నమ్మకం.. దీపానికి ఎంతో విశిష్టత ఉంది.. దీపాన్ని సాక్షాత్తు భగవంతుడి స్వరూపంగా హిందువులు భావిస్తారు.. ప్రమిదల్లో ఉంచే ఒత్తిని శరీరంగా, జ్వాలను ప్రాణంగా, నూనెను కర్మ ఫలంగా పేర్కొంటారు.. నూనె అనే కర్మఫలం ఉన్నంత వరకే ఒత్తి అనే శరీరంలో జ్వాల అనే ప్రాణం ఉంటుందన్నది దీపంలోని తత్వం అని పురాణవేత్తలు వివరిస్తన్నారు..

పౌర్ణమి నాడు 365 ఒత్తులతో దీపారాధన: శివనామస్మరణం చేస్తూ ఒత్తులను తయారు చేసి రోజుకు ఒకటి చొప్పున 365 ఒత్తులను చేసి కార్తీక పౌర్ణమి రోజున దీపారాధన చేస్తే పుణ్యం వస్తుందన్నది భక్తుల విశ్వాసం.. కార్తీకమాసం లోని ఏకాదశి రోజు ఉపవాసం, ద్వాదశి రోజు తులసి వివాహం, వైకుంఠ చతుర్ధశిన ఉసిరి వివాహం, ఉసిరి చెట్టు కింద దీపారాధన చేస్తారు.. కార్తీక పౌర్ణమి నాడు 365 ఒత్తులతో దీపారాధన చేస్తే మహాశివుడి కటాక్షం లభిస్తుందన్నది విశ్వాసం.. పౌర్ణమి రోజు దీపారాధన చేస్తే ఏడాది పొడవునా చేసినంత పుణ్యం కలుగుతుందని నానుడి..నది స్నానాలు ఆచరించడం ద్వారా మహా విష్ణుడి కృపకు పాత్రులవుతారన్నది భక్తుల నమ్మకం..

జ్వాలా తోరణం: పురాణాల ప్రకారం.. రామాయణం సమయంలో సీతమ్మను వెతికేందుకు లంకాపురికి హనుమంతుడు వెళ్తాడు.. అప్పుడు రాక్షసులు హనుమంతుడిని బంధించి తోకకు నిప్పుపెడతారు.ఇందుకు ఆగ్రహించిన హనుమంతుడు లంకా దహనం చేస్తాడు.. అది కూడా కార్తీక పౌర్ణమి రోజునే జరిగిందని శాస్త్రులు తెలుతున్నారు. అందుకు గుర్తుగా పాపాలు నశించాలని, మంచి జరగాలని కోరుతూ శివాలయాల్లో జ్వాలా తోరణాలు వెలిగిస్తారు.. దీనినే కృత్తిక దీపోత్సవం అంటారు.. అలాగే శివుడు ఈ కార్తీకపౌర్ణమి రోజు త్రిపురాసురున్ని వధించిన రోజు కావడంతో దీనిని త్రిపుర పౌర్ణమి అని కూడా పిలుస్తారని పండితులు వివరిస్తున్నారు.

నేడు కార్తీకపౌర్ణమి: కార్తీక పౌర్ణమి ఈసారి మంగళవారం రోజు రావడం మరింత సంప్రదాయాన్ని సంతరించుకుంది.. కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. లక్షా బిల్వార్చన, మహాన్యాస రుద్రాభిషేకాలు,విష్ణువుకు తులసి అర్చనలు చేస్తారు. అభిషేకాలు, అర్చనలు చేయించే స్థోమత లేని వారు కనీసం ఈ పూజలను చూసినా ఫలితం లభిస్తుందని పండితులు చెబుతున్నారు..

నేడు చంద్రగ్రహణం:

కార్తీకపౌర్ణమి రోజున పాక్షిక చంద్రగ్రహణం కనిపిస్తోంది... ఈ చంద్రగ్రహణం భారతదేశం లోని చాలా ప్రాంతాల్లో పాక్షికంగా కనిపిస్తుంది..ఇది రాహుగ్రస్త పాక్షిక చంద్ర గ్రహణం.. ఈ గ్రహణం భరణీ నక్షత్రం మేషరాశిలో సంభవించబోతుంది..ఇది 27 ఏళ్ల నాటి చంద్రగ్రహణమని పంచాంగం చెబుతోంది..మానవాళిపై ఈ గ్రహణం ప్రభావం దాదాపుగా నాలుగు గంటల పాటు ఉంటుంది..ఈ సమయంలో చంద్రుడు పూర్తిగా ఎరుపు రంగులో ఉంటాడు.. దీనినే సూపర్‌మూన్ అని పిలుస్తారు.. భారత కాలమాన ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 2.39 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6.19 గంటలకు ముగుస్తుంది.. గ్రహణ స్పర్శ కాలం మధ్యాహ్నం 2.39 గంటలకు, సంపూర్ణ చంద్రగ్రహణం మధ్యాహ్నం 3.46 గంటలకు గరిష్ట గ్రహణ కాలం సాయంత్రం 4.39 గంటలకు, గ్రహణ మధ్య కాలం సాయంత్రం 5.11గంటలకు, గ్రహణ మోక్ష కాలం సాయంత్రం 6.19 గంటలకు ఉన్నవి..ఈ గ్రహణం చంద్రోదయం అయ్యాక సాయంత్రం పాక్షికంగా కనిపిస్తోంది..

గ్రంథాలయాల వల్ల జ్ఞానం పెరుగుతుంది

చిప్పగిరి,నవంబరు 7,ప్రభాతవార్త : గ్రంథాలయాలు ప్రతి ఒక్కరిలో మేధాసంపత్తిని,లోకజ్ఞానాన్ని పెంపొందిస్తాయని గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్,ఆలూరు వైసిపి ఇంచార్జ్ నారాయణస్వామిలు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో భోగేశ్వర దేవాలయం సమీపంలో వైసిపి మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణ,ఎంపిపి హేమలత భర్త వైసిపి యువ నాయకులు జూటూరు మారయ్య,సర్పంచ్ గోవిందరాజులు,గ్రంథాలయ అధికారి అబ్దుల్ రసూల్‌ల ఆద్వర్యంలో రూ.20లక్షలతో గ్రంథాలయ భవన నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయం అనేది ఒక దేవాలయం లాంటిదన్నారు. విద్యార్థిని,విద్యార్థులకు మరియు చదువుకున్న ప్రతిఒక్కరికి కూడా గ్రంథాలయాల వలన కొత్త విషయాలు తెలుసుకోవడానికి జ్ఞాన సంపద పెంచుకోవడానికి ఉపయోగకరంగా ఉంటాయన్నారు. సిఎం జగన్ గ్రంథాలయాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి డిజిటల్‌గా మారుస్తూ అధిక నిధులను కేటాయిస్తున్నారన్నారు. ఏరూరు,నంచర్ల,గుమ్మనూరు గ్రామాల్లో ఉప గ్రంథాలయాలు నిర్మించడానికి త్వరలోనే శ్రీకారం చుడతామన్నారు. అనంతరం నాయకులు అందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ధర్మేంద్ర,సర్పంచ్‌లు నీలకంఠ,భీమా,కోకన్వినర్ హనుమన్న,జిల్లా వాల్మీకి అధ్యక్షుడు రామాంజిని,ఆలూరు వైసిపి కన్వినర్ వీరేష్,నాయకులు శ్రీధర్,రాజన్న,శేఖన్న,సతీష్,బాలకృష్ణ,తహశీల్దార్ లక్ష్మినారాయణ,పంచాయతీ కార్యదర్శి నాగభూషణం,ఎస్ఐ మల్లికార్జున,ఉమాకాంత్‌స్వామి,వాలంటరీ తదితరులున్నారు.

భోగేశ్వరుడిని దర్శించుకున్న సీఐ కుటుంబ సభ్యులు

గడివేముల, నవంబర్07, ప్రభాతవార్త ; పాణ్యం సీఐ వెంకటేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ దుర్గా భోగేశ్వరుడిని సోమవారం దర్శించుకుని స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చన నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు శ్యామ్‌సుందర్‌శర్మ, ఆలయ సిబ్బంది సీఐను శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కురువలకు ఎస్‌సి దృవీకరణ పత్రం ఇవ్వొద్దు

హాలహర్వి,నవంబరు 7,ప్రభాతవార్త : కురువలకు ఎస్‌సి దృవీకరణ పత్రం ఇవ్వొద్దని ఆలూరు తాలుక ఎమ్మార్పీఎస్ నాయకులు కత్తి రామాంజినేయులు,మండల నాయకులు గూళ్యం ఎల్లప్ప, మాలమహానాడు తాలుక గోపాల్‌లు తహశీల్దార్ మల్లికార్జునకు వినతిపత్రం అందచేశారు. సోమవారం హాలహర్విలో వారు మాట్లాడుతూ 2-11-2022న రాష్ట్రప్రభుత్వం జీఓ 53 మాదాసి-మాదారి కురువ కులం వారికి ఎస్‌సి దృవీకరణ పత్రం ఇవ్వాలని సంబంధిత తహశీల్దార్,డిప్యూటీ తహశీల్దార్‌లకు ఆదేశాలు జారీ చేశారని కానీ రాయలసీమ జిల్లాల్లో గతంలో కురువ కులానికి చెందిన వారు వార్డుమెంబర్లు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,జడ్‌పిటిసిలు,జిల్లా చైర్మన్‌లు,మంత్రులుగా రాజకీయంగా, ఆర్థికంగా, ఉద్యోగులుగా గ్రామంలోని అగ్రవర్ణాలుగా చలామణి అవుతున్నారన్నారు. మన రాయలసీమ ప్రాంతంలో మాదాసి-మాదారి కురువ ఎక్కడ లేరు ప్రస్తుతం 2022లో కూడా కులం వారు బిసి సర్టిఫికేట్లు తీసుకున్నారన్నారు. కావున ఈ నెల 2న జీఓ 53ను ప్రభుత్వం విడుదల చేసిందని కావున పైన తెలిపిన జీఓను రద్దు పరిచి ఎస్‌సి కులాలకు న్యాయం చేయాలని తహశీల్దార్ మల్లికార్జున స్వామికి వినతిపత్రం అందచేశారు. మాలమహానాడు నాయకులు వీరేష్,హుసేన్ తదితరులున్నారు.

దేశెట్టి శ్రీనుకు గ్రేట్ అర్టిస్ట్ అవార్డు

నందికొట్కూరు,నవంబర్ 7,ప్రభాతవార్త: ఈ నెల 6వ తేదీన చోడవరం చిత్రకళా నిలయం ఐదవ వార్షికోత్సవం సంధర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో దేశెట్టి శ్రీనుకు గ్రేట్ అర్టిస్ట్ అవార్డు దక్కింది. ఆదివారం విశాఖపట్నం అనకాపల్లి జిల్లా చోడవరంలో నీ ప్రమ సమాజం ఆవరణంలో యం.పి.బీసెట్టి వెంకట సత్యవతి, ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్మేల్యే కరణం ధర్మశ్రీ, ఫారెస్ట్ రేంజర్ రామ్‌నరేష్ చేతుల మీదుగా అవార్డు, మెమొంట్‌ను అందజేశారు. అలాగే శ్రీను ఆర్ట్స్ అకాడమీ చిన్నారులకు బంగారు పథకాలు లభించినట్లుగా శ్రీను తెలిపారు. ప్రతిభ కనపరిచిన వారిని సీనియర్ చిత్రకారులు శర్మ,నిర్వాహకులు బొడ్డేటి సూర్యనారాయణ అభినంధించారు.

కురువలకు ఎస్‌సి దృవీకరణ పత్రం ఇవ్వొద్దు..!

– ఎమ్మార్పీఎస్ మండల కన్వినర్ మాదిగ వెంకటేష్

హొళగుంద,నవంబరు 7,ప్రభాతవార్త : కురువలకు ఎస్‌సి దృవీకరణ పత్రం ఇవ్వొద్దని ఎమ్మార్పీఎస్ మండల కన్వినర్ మాదిగ వెంకటేష్ అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహశీల్దార్ దీపకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2-11-2022న రాష్ట్రప్రభుత్వం జీఓ :53 మాదాసి-మాదారి కురువ కులం వారికి ఎస్‌సి సర్టిఫికేట్ ఇవ్వాలని సంబంధిత తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్‌లకు ఆదేశాలు జారీ చేశారని రాయలసీమ జిల్లాల్లో గతంలో కురువ కులానికి చెందిన వారు వార్డుమెంబర్లు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,జడ్‌పిటిసిలు,జిల్లా చైర్మన్‌లు, మంత్రులుగా రాజకీయంగా,ఆర్థికంగా,ఉద్యోగులుగా గ్రామంలోని అగ్రవర్ణాలుగా చలామణి అవుతున్నారన్నారు. రాయలసీమలో మాదాసి-మాదారి కురువ ఎక్కడ లేదన్నారు. ప్రస్తుతం 2022లో కూడా బిసి సర్టిఫికేట్లు తీసుకున్నారన్నారు. కావున ఈ నెల 2న జీఓ 53ను విడుదల చేసిన జీఓను రద్దు పరిచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని మభ్యపెట్టి ఎస్‌సి దృవీకరణ పత్రాలు తీసుకుంటే వారిపై సిబిఐ,సిఐడి అధికారుల ద్వార విచారణ జరిపి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొల్లూరు లింగప్ప, సినిమా మంగన్న,మాలమహానాడు మండల అధ్యక్షులు భజన చిదానంద, తిమ్మయ్య, వార్డుమెంబర్ వీరేష్,పామన్న, తప్పెట మల్లి,వరాల వీరేష్,మురళీ,చెన్నప్ప, శేషు,మహదేవ,మల్లి తదితరులున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

దేవనకొండ,నవంబరు 7,ప్రభాతవార్త : మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి కోటకొండలో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో సీజనల్ వ్యాధుల గురించి గ్రామప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాధుల బారిన పడకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామప్రజలు రోగాల బారిన పడకుండ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండ ప్రధాన వీధుల్లో స్ప్రే చేయించారు. ఈ కార్య క్రమంలో ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి

తుగ్గలి,నవంబరు 7,ప్రభాతవార్త : అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,సహాయ కార్యదర్శి వడ్డే నాగరాజు,చదువుల కాశీనాథ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని మారెళ్ల,బొందిమడుగుల,రాంకొండ గ్రామాలతో పాటు మరిన్ని గ్రామాల్లో మండల కార్యదర్శి సుల్తాన్ ఆద్వర్యంలో సచివాలయాల ముందు రైతులతో కలిసి ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాల వలన సాగు చేసిన పత్తి,మిరప,ఉల్లి,టమోటా తదితర పంటలు పొలంలోనే కుళ్లిపోయాయన్నారు. ఉల్లి,మిరప నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.60వేలు,పత్తి,వేరుశనగ,టమాట,ఆముదం తదితర పంటలకు ఎకరాకు రూ.40వేలు పరిహారంగా ఇవ్వాలన్నారు. నష్టపోయిన రైతులకు పంట భీమా పథకం వర్తింపచేసి భీమా డబ్బును వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం సచివాలయ సెక్రటరీలకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి,ఫోటో వెంకటేష్,మాబు,పీరా, రాంరెడ్డిలతో పాటు మరికొంతమంది తదితరులు పాల్గొన్నారు.

విలేఖరులపై దాడి అధికారపార్టీ అనుచరుల పనే

– దాడిని ఖండించిన టిడిపి నాయకులు

నంద్యాల, నవంబరు 07, ప్రభాతవార్తః నంద్యాల పట్టణంలో రోజు రోజుకు అక్రమాలు, అన్యాయాలు, దౌర్జనాలు పెరిగిపోతున్నాయని పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని టిడిపి మాజీ కౌన్సిలర్, అధికార ప్రతినిధి ఎంఎ గౌస్ పేర్కొన్నారు. సోమవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గాందీచౌక్ వద్ద కూరగాయల మార్కెట్‌లో రాత్రి 10 గంటల సమయంలో ఇరువర్గాలు 200 మంది గుమికూడడంతో అటుపోతున్న విలేఖరులు విధినిర్వహణలో భాగంగా అక్కడ ఏమి జరుగుతుందోనని సమాచారం సేకరిస్తున్న సమయంలో అధికారపార్టీ అనుచరులుగా చలామణి అవుతున్న 10 మంది అధికారపార్టీ నేతల అనుచరులు ఇద్దరు విలేఖరుల మీద పిడిగుద్దులతో తీవ్రంగా దాడిచేసి వారి వద్దనున్న సెల్‌ఫోన్లు లాక్కొని పగలగొట్టడం జరిగిందన్నారు. నంద్యాల్లో రౌడీషిటర్ల దాడితో ఓ కానిస్టేబుల్ చనిపోయిన విషయం తెలిసిందే అన్నారు. పాత్రికేయులపై కూడ దాడిచేయడం చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకోవం ఎంతవరకు సమంజసమని వాపోయారు. పోలీస్ ఉన్నతాధికారులు ఇలాంటి ఘటనలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రామాలయంలో సహస్రదీపాలంకరణ

–అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

నంద్యాల హాస్పటల్, నవంబరు 07, ప్రభాతవార్తః నంద్యాల పట్టణంలోని రామాలయంలో శ్రీభగవత్ సేవా సమితి అధ్వర్యంలో కార్తీకమాస మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా సహస్రదీపా అలంకరణసేవా, జ్వాలాతోరణ సేవలు ఘనంగా నిర్వహించారు. కమిటీ నిర్వాహకులైన సముద్రాల సూరయ్య,మధుసూదన్‌రావు, దేవరశెట్టి శ్రీనివాస్, గురుప్రసాద్‌ల అధ్వర్యంలో ఈకార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు రామాలయంలో నూతనంగా అలంకరించిన ప్రాంగణంలో భక్తులు లోక కళ్యాణం కోసం ప్రతే్యక పూజలు నిర్వహించారు. ప్రప్రదమంగా భక్తులు ఎంతో వ్యయప్రయాసాలకోర్చి మణిదీప వర్ణన చిత్రాలతో సహస్ర దీపాలం కరణసేవతో పాటు జ్వాలాతోరణం సేవలు చేశారు. భక్తులు మణిదీపవర్ణన పాటకు పరవశించారు. భక్తులు ఆ పాటను నేర్చుకునేందుకు తహతహలాడారు. ఈమణిదీపవర్ణన ప్రాముఖ్యతను భక్తులు అడిగి తెలుసుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొంటే శక్తివంతమైన అశీర్వాదాలు పొందుతారన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మూలవీరాట్ సేవలో భగవంతునికి గంధంతో విశేష అలంకరణ చేశారు.

మోస పోయిన రైతులను ఆదుకోవాలని ధర్నా

కోడుమూరు, నవంబర్7, ప్రభావార్త ః ఖరీఫ్ సీజన్‌లో నకిలి విత్తనాలతో సాగు చేసి నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం మండలంలోని వర్కూరు గ్రామ సచివాలయం కార్యాలయం ఎదుట సిపిఐ ఆద్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు రాజు ధర్నానుద్ధేశించి మాట్లాడుతూ ప్రతి ఏటా రైతులు సాగు చేసే పంటలపై వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లేక పోవడం వల్ల మార్కెట్‌లో నకిలి విత్తనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్నారు. కోడుమూరు మండలంలో ప్రతి ఏటా ఇక్కడి రైతులు అధికంగా పత్తి పంటలనే సాగు చేస్తున్నారని ఈ ఏడాది కూడా రైతులు పత్తి సాగు చేసిన రైతులకు నకిలీ విత్తనాల వల్ల పంట దిగుబడి సాధించ లేక పోయారన్నారు. ఇదే విధంగా ఉల్లి,మెరప పంటలు కూడా నకిలీ విత్తనాలతో రైతులు పెద్ద ఎత్తున నష్ట పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మునుస్వామి రైతు సంఘం నాయకులు కొళాయి రాముడు, రంగన్న, ఇమ్మానియేల్, దాసు, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహ అవిస్కరణలో మంత్రి రోజా

(మొదటి పేజీ తరువాయి) తదుపరి ఏర్పాటు చేసిన సభ వేదికపై ఎమ్మేల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి మాట్లడుతూ నియేజవర్గ ప్రజల సమస్యలను పరిస్కరించే దిశగా పనిచేయడం జరుగుతుందని,అదే విధంగా నుండిపెంట కాలనీలో ప్రజల యొక్క ఇబ్బందులకు గుర్తించి మంచీనీరు,విధ్యుత్ మీటర్లు,సచివాలయాల ఏర్పాటు,గ్రామ పంచాయితికి కృషి తదితర అబివృద్ధి పనులను ఏర్పాటు చేయడం జరిగిందనా్నరు.అదే విధంగా మంత్రి ఆర్కే రోజా మాట్లడుతూ శ్రీశైలంప్రాజెక్టు కాలనీ మర్చంట్ అసోసియేన్ వారు జాతాపిత మహాత్మాగాంధీ, అమరజీవి పోట్టి శ్రీరాములు ఇద్దరి మహనీయుల విగ్రహాల అవిస్కరణకు తమను ఆహ్వానించడం తమకు చాల సంతోషంగా ఉందన్నారు.పోట్టిశ్రీరాములు మన తెలుగు వారి స్వాంత్రంత్ర్య కొసం తమ ప్రాణాలను పనంగా పెట్టాడని,జాతిపిత మహాత్మాగాందీ దేశ స్వాత ంత్ర్యం కొసం ఎంతో కష్టపడ్డాడని తెలిపారు.వారు ఇద్దరి పుణ్యమే ఈ రోజు మనం ఇంత సంతోషంగా, స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామని అన్నారు.మూడు రాజధానులు ఉంటే మూడు ప్రాంతాలు అబివృద్ధి చెందుతాయి అని ముఖ్యమంత్రి జగన్‌మొహన్‌రెడ్డి చెప్తున్నాడో అవి అకాలంలోనే పోట్టిశ్రీరాములు,మహాత్మాగాంధీ చేసారని పోట్టి శ్రీరాములు బాష్యప్రయుక్తం కోసం పోరాట చేసాడని,మహాత్మా గాంధీ గ్రామస్వరాజ్యం కోసం తపించారని మన తెలుగు వారందరికి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ఇవ్వడం జరిగిందన్నారు.వైఎస్ఆర్‌సిపి ఎన్నికల్లో పెద ప్రజలకు ఇచ్చిన ప్రతి ఓక్క వాగ్దనం జగనన్న నేరవేర్చాడం జరుగుతుందన్నారు.జగన్‌మొహన్‌రెడ్డి అన్ని కులాలకు,మతాలకు,పార్టిలకు అన్నింటికి అతీతంగా సంక్షేమ పాలన అందించడం జరిగిందని వ్యాక్యనించారు. మహాత్మాగాంధీ,పోట్టిశ్రీరాములు కన్నకళలను జగనన్న నేరవేర్చాడం జరుగుతుందన్నారు. ఓక నాయకుడు ఎట్లా ఉండాలో జగన్‌మొహన్‌రెడ్డిని చూసి తెలుసుకోవాలని ఎన్ని కష్టాలు వచ్చిన,నష్టాలు వచ్చిన చెరగని చిరునవ్వుతో ముందుకు సాగుతుండడం జరుగుతుందని అన్నారు.ప్రజలు నమ్మిన నాయకుడు కాబట్టి ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని పేర్కన్నారు. సంక్షేమాన్ని అందిస్తున్నాము కాబట్టే ఈ రోజు ప్రతి గడపగడపకు అందరం ప్రజల వద్దకు వెళ్లగలుగుతున్నామని చెప్పారు.రాబోయే రోజుల్లో కూడా జగనన్న మరోమారు ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఓక్కరు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వాసవీ సత్ర సముదాయము అధ్యక్షులు దేవకి వేంకటేశ్వర్లు,ఆర్యవైశ్య నిత్య అన్నపూర్ణ సత్రముల అధ్యక్షులు వెగ్గ వెంకట శ్రీనివాసులు,స్థానిక వైసిపి నాయకులు ఓట్టివెంకటరెడ్డి,భరత్‌రెడ్డి,గుండయ్య,తదితరులు పాల్గొన్నారు.

రామ్‌జలకు జలహారతి..

– జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోనిటౌన్, నవంబర్07, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలోని రామ్‌జల నల్లచెరువుకు సోమవారం సాయంత్రం జలహారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత రామ్‌జల నల్లచెరువు నిండుకుండలా తొణికిసలాడుతోందని చెప్పారు. వర్షాలకు చెరువు నిండడం సంతోషంగా ఉందన్నారు. ఆదోని పట్టణంతోపాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఇక తాగునీటి సమస్య ఉండదన్నారు. ప్రజలకు సకాలంలో నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో రామ్‌జల నల్లచెరువుకు జలహారతి కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అంతకముందు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఉన్న కళ్యాణమండపాలను పునరుద్ధరిస్తాం

(మొదటి పేజీ తరువాయి) ప్రధానంగా జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న కళ్యాణ మండపాలను త్వరలోనే టెండర్లు పిలిచి పునరుద్ధరణ చేపడతామని ఆయన అన్నారు.అదే విధంగా హిందూ ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా వెనుకబడిన సామాజిక వర్గాలు ఉన్న గ్రామాల్లో దేవాలయాలను టీటీడీ ఆధ్వర్యంలో నిర్మిస్తామని ఆయన అన్నారు.ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో ఈ కార్యక్రమం పెద్దఎత్తున చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.యాగంటి దేవస్థానంలో టీటీడీ కళ్యాణ మండపం కోసం పాణ్యం ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి,ఆయన సోదరులు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలు ఎంతో ఒత్తిడి తీసుకువచ్చారని వారికిచ్చిన మాట ప్రకారం రూ.3కోట్ల నిధులతో నిర్మాణం చేపట్టి ఏడాదిలోగా పూర్తిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

30 ఏళ్ల చిరకాల కల నెరవేరింది : పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి : ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి,కాటసాని రామిరెడ్డిలు మాట్లాడుతూ యాగంటి దేవస్థానంలో టీటీడీ కళ్యాణ మండపం ఏర్పాట్లు తమ 30 ఏళ్ల చిరకాల వాంఛ అని అది ఈ రోజు నెరవేరడం పట్ల ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.ఆ వెంకటేశ్వరస్వామి యాగంటి స్వామి అనుగ్రహం,టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి,ఈవో ధర్మారెడ్డి సహకారంతోనే ఇది సాధ్యమైందని వారికి ధన్యవాదాలు తెలిపారు.యాగంటి దేవస్థానంలో టీటీడీ ఆధ్వర్యంలో కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం వల్ల పేదవారికి స్వామి సన్నిధిలో కళ్యాణం తక్కువ ఖర్చుతో జరుపుకును అవకాశం దక్కుతుందన్నారు.ఈ ఏడాది కార్తీక పౌర్ణమి,లక్షదీపోత్సవం కూడా టీటీడీ ఆధ్వర్యంలో జరుగుతుండడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.ఎటువంటి అవాంఛనీ

ఆదుకోవాల్సిన కొడుకు అసువులు బాసాడు..

-రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..

తుమ్మిగనూరు(కోసిగి), నవంబరు 7, ప్రభాతవార్త : ఆ ఇంట్లో కుటు ంబ పెద్ద చనిపోవడంతో ఉన్న ఒక్క కుమారుడే ఇంటికి పెద్ద దిక్కు గా మారాడు.. ఉన్న తల్లిని చూసుకుంటూ ఏదో చిన్న ప్రైవేట్‌గా ఉద్యోగం చేస్తూ కుటుంబాని పోషించుకుంటున్న తరుణంలో ఆదుకోవాల్సిన కొడుకు అమాంతంగా అసువులు బాసాడు.. రోజు మాదిరిగానే వెళ్లొస్తానమ్మా అంటూ చెప్పి బయటకు వచ్చిన ఆ కుమారుడికి బొలోరో రూపంలో మృత్యువు ముంచుకొచ్చింది.. దీంతో బొలోరో ఢీ కొని జంగం సురేష్(23) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం కోసిగి మండల పరిధిలోని తుమ్మిగనూరు గ్రామ సమీపంలో చోటు చేసుకుంది.. పోలీసులు, గ్రామసు ్తలు తెలిపిన వివరాల మేరకు కోసిగి మండలం నదీతీర గ్రామమైన సాతనూరు గ్రామానికి చెందిన జంగం సిద్ద లింగస్వామికి, సిద్దలింగమ్మల దంపతులకు ఏకైక కుమారుడు జంగం సురేష్.. గత కొద్ది కాలం క్రితం జంగం సిద్దలింగస్వామి మరణించడంతో కుటుంబ భారం సురేష్‌పై పడింది.. దీంతో రాయచూరులో ఓ ప్రైవేట్ కంపెనీలో అకౌంటెంట్‌గా పనిలో చేరాడు.. ఏదో కొంత సంపాదించుకుని వివాహం చేసుకుని తన తల్లికి చేదోడుగా ఉండాలని అనుకున్నాడు.. రోజు సాతనూరు గ్రామం నుండి తుంగభద్ర స్టేషన్‌కు వెళ్లి బీదర్ రైల్‌లో రాయచూరుకు వెళ్లేవాడు.. ఇందులో భాగంగా సోమవారం ఉదయం సమయంలో రాయచూరుకు వెళ్లేందుకు సిద్ధమై ఇంట్లో తన తల్లికి అన్ని జాగ్రత్తలు చెప్పి అవసరమైన సరుకులు తీసుకువస్తానని బయటకు వెళ్లాడు.. సాతనూరు గ్రామం నుండి తుంగభద్ర రైల్వేస్టేషన్ 5 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ఎదైన వాహనం వెళ్తే లిఫ్ట్ అడిగి వెళ్లేవాడు.. కాగా సోమవారం ఉదయం అదే గ్రామానికి చెందిన ఈరన్న అనే వ్యక్తి తుంగభద్ర గ్రామానికి మోటర్ సైకిల్‌పై వెళ్తుంగా సురేష్ లిఫ్ట్ అడిగాడు.. సరేనని మోటర్‌సైకిల్ ఎక్కి సాతనూరు గ్రామం దాటి తుమ్మిగనూరు అనే గ్రామ సమీపంలో చేపల కోసం వస్తున్న బోలోరో వాహనం వీరి మోటర్ సైకిల్‌ణు వేగంగా వచ్చి ఢీ కొంది.. దీంతో సురేష్ అక్కడికక్కడే మృతి చెందగా, ఈరన్న తీవ్ర గాయాలపాలయ్యాడు..ఇంటిలో చెప్పి అంతలోనే మృత్యువాత పడిన సంఘటన తెలుసుకున్న తల్లి సిద్దలింగమ్మ స్పృహ కొల్పోయింది..పట్టపగలు ఈ దుర్ఘటన జరగంతో గ్రామ ప్రజలు తందోపతండాలు వచ్చారు..ప్రమాద విషయాన్ని పోలీసులకు తెలిపారు.. సమాచారం అందుకున్న ఎస్ఐ రాజారెడ్డి హుటాహుటిన తన సిబ్బందిని సంఘటన స్థలానికి పంపి పరిస్థితిని సమీక్షించార.. మృతి చెందిన సురేష్ దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా, తీవ్రగాయా పాలైన ఈరన్నకు ఆదోని ఆసుపత్రిలో చికిత్స చేయించి మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు.. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు..కాగా ఏకైక కుమా రుడు అకారణంగా మృతి చెందడంతో తల్లి రోధిస్తున్న తీరు చూసి గ్రామస్థులు కంటతడి పెట్టారు.. గ్రామంలో విషాదఛాయలు నెలకున్నాయి..

గ్రీన్ కో కంపెనీ భూ బాధితులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి

-15 రోజుల్లోగా భూ బాధితులకు నష్టపరిహారం ఇవ్వకుంటే గ్రీన్ కో కంపెనీ పనులు అడ్డుకుంటాం

- ప్రభుత్వ భూముల్లో సాగుచేసుకుంటున్న రైతులకు న్యాయం చేయాలి

- దౌర్జన్యంగా భూములు లాక్కుంటామంటే కుదరదు

ఆందోళన చేస్తున్న నాయకులు

పాణ్యం, నవంబర్ 7, ప్రభాతవార్త ; పిన్నాపురం రైతులకు 15 రోజుల్లోగా నష్టపరిహారం ఇవ్వకుంటే గ్రీన్ కో కంపెనీ పవర్ ప్రాజెక్టు పనులను అడ్డుకుంటామని సీపీఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు హెచ్చరించారు. సోమవారం పిన్నాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీ పి.మధు గ్రీన్‌కో కింద భూములు కోల్పోయిన భూ బాధితా రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం గ్రీన్ కో కంపెనీ ఆధ్వర్యంలో జరుగుతున్న పవర్ ప్రాజెక్టు పనులను సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకం ్రరెడ్డి, నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.నాగరాజు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజ శేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.సద్దాం హుసేన్, జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌తో పాటు సీపీఎం నాయకులు, బాధితా రైతులతో కలిసి పరిశీలించడానికి వెళ్తున్న నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులు రైతులు అక్కడే బైఠాయించి గ్రీన్ కో కంపెనీలోకి వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. అక్కడికి చేరుకున్న ఎస్ఐ సుధాకర్ రెడ్డి గ్రామ్ ప్రజలను అరెస్టు చేస్తామని, ఇక్కడి నుంచి వెళ్లాలని, బెదిరించే ధోరణితో మాట్లాడడంతో ఎస్ఐ సుధాకర్‌రెడ్డికి సీపీఎం నాయకులకు వాగ్వాదం జరిగింది. ఆ ప్రాంతమంతా కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణంగా మారడంతో విషయం తెలుసుకున్న వెంకటేశ్వరరావు గ్రీన్ కో కంపెనీ వద్దకు చేరుకుని పెనుమల్లి మధుతో మాట్లాడారు. గ్రీన్ కోసం కంపెనీ నిర్వాహకులను పిలిచి సమస్య పరష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో నాయకులు శాంతించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ 15 రోజుల్లోగా నష్టపరిహారం ఇవ్వకుంటే అన్ని రాజకీయ పార్టీలను పిన్నాపురం పిలిపిస్తామని, పనులు అడ్డుకుంటామని, అందుకు ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేనే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

– పాణ్యం సీఐ సమక్షంలో గ్రీన్ కో కంపెనీ మేనేజర్‌తో చర్చలు జరిపిన సీపీఎం నేతలు : మండలంలోని పిన్నాపురం గ్రామంలో రైతుల భూముల్లో చేపడుతున్న గ్రీన్ కో కంపెనీ పనులను పరిశీలించడానికి వెళ్లిన సీపీఎం మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధును పోలీసులు అడ్డుకున్నారు. కంపెనీ చేపడుతున్న పనుల వద్దకు వెళ్ల వద్దని ముందుకు వెళ్తున్న సీపీఎం మాజీ ఎంపీ మధుతో పాటు నాయకులను అడ్డుకున్నారు. పోలీసుల తీరును ఖండిస్తూ పి.మధు, సీపీఎం నేతలు కె.ప్రభాకర్‌రెడ్డి, రమేష్‌కుమార్, ఎ.నాగరాజు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.సద్దాం, హుసేన్, సుధాకర్, సుబ్బరాయుడు, నరసింహా, బాల వెంకట్, గ్రామ రైతులు ప్రసాద్ తదితరులు గ్రీన్ కో కంపెనీకి వెళ్లే రోడ్డుపై బైఠాయించారు. అక్కడికి చేరుకున్న సీఐ గ్రీన్ కో కంపెనీ నిర్వాహకులను ఇక్కడికి పిలిపించి మాట్లాడిస్తానని హామీ ఇచ్చారు. కంపెనీ మేనేజర్ శ్రీనివాసరావును ఆందోళన చేస్తున్న నాయకుల వద్దకు పిలిపించి చర్చించారు. రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా పట్టా భూములపై రోడ్డు ఎలా వేస్తారు, రైతుల సమస్యలు పరిష్కరించకుండా కంపెనీ పనులు ఎలా చేస్తారని చట్టాని అతిక్రమిస్తున్నారని, రైతులతో చర్చించి వారి భూములు తీసుకొని పనులు చేపట్టాలన్నారు. 15 రోజుల్లోగా సమస్య పరిష్కారం కావాలని, లేనిపక్షంలో పనులను అడ్డుకుంటామని చెప్పారు.

నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి

దేవనకొండ,నవంబరు 7,ప్రభాతవార్త : ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల,కల్తీ విత్తనాలు,ఎరువుల వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి,సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసరావులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ పట్టణ సమితి కార్యదర్శి ఎం.నెట్టేకల్ ఆద్వర్యంలో పార్టీ శాఖల నందు జిల్లా సమితి పిలుపులో భాగంగా దేవనకొండ, కుంకనూరు,కరివేముల,ప్యాలకుర్తి,నల్లచెలిమిల,పి కోటకొండ,గుండ్ల కొండ సచివాలయాల ముందు రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాల వలన సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమయంలో తీవ్రంగా నష్టం జరిగితే వ్యవసాయ శాఖ,రెవెన్యూ శాఖ అధికారులు ఏ మాత్రం నష్టం జరగలేదని రిపోర్టు ఇవ్వడం భాదాకరమైన విషయమన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి ఉల్లి,మిరప పంటలకు ఎకరాకు రూ.60వేలు, పత్తి,వేరుశనగ,టమాట,ఆముదం తదితర పంటలకు ఎకరాకు రూ.40వేలు పరిహారంగా ఇవ్వాలన్నారు. కేంద్ర కరువు బృందం నష్టపోయిన పంటలను పరిశీలించి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని తెలిపారు. పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ.10వేలు ప్రకటించాలన్నారు. రైతులు పండించిన అన్నిరకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,ఇలా అనేక రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ప్రతిరైతుకు పరిహారం అందించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుంకనూరు సచివాలయం ముందు జరిగిన ధర్నాలో హమాలీ దస్తగిరి,కరివేములలో సచివాలయ శాఖ కార్యదర్శి నరసింహులు,సీనియర్ నాయకులు బాలాజీ,పాలకుర్తి సచివాలయం నందు అశ్వద్దామ,ఉరుకుంద,పి కోటకొండలో శాఖ కార్యదర్శి జక్కల,హరిచంద్ర, గుండ్లకొండలో సీనియర్ నాయకులు తిమ్మప్ప,నల్లచెలిమిలలో భూపేష్,బజారిలతో పాటు సిపిఐ,ప్రజాసంఘాల నాయకులు రామాంజినేయులు,వెంటేశ్వరులు,వెంకటరాముడు,రంగన్న, పాల్గొన్నారు.

రూ.25 లక్షలు డిగ్రీ కళాశాలకు మంజూరు

– విద్యార్థులకు 12 టాయిలెట్లు, వేయింటింగ్ రూంలకు నిధులు

నంద్యాల, నవంబరు 07, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా కేంద్రంలో ఉన్న పిఎస్‌సి, కెవిఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వసతులు అధ్వాన్నంగా ఉన్నాయని ప్రిన్సిపాల్ శశికళ నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది.స్పందిని ఎమ్మెల్యే విద్యార్థుల టాయిలెట్ల కోసం వేయింటింగ్ రూం కోసం తన మిత్రులు లారస్ లాబ్స్ కంపెనీకి చెందిన సత్యనారాయణ ఛావ, సౌమ్య, చంద్రకాంత్‌ల అర్థికసాయంతో రూ.25 లక్షలు మంజూరు చేయించారు. విద్యార్థులు టాయిలెట్స్ కోసం చాల ఇబ్బందులు పడేవారన్నారు. వచ్చిన నిధులతో ప్రిన్సిపాల్ డా.శశికళ, వైస్ ప్రిన్సిపాల్ శైలజ రాణీలు సోమవారం భూమి పూజ నిర్వహించారు. కళశాలలో విద్యాప్రమాణాల పెంపుకు ఈసౌకర్యాలు తొడ్పడతాయని వారు పేర్కొన్నారు. గతంలో కళాశాల అభివృద్ధికి ఎంతో కృషిచేశారన్నారు. కళాశాలలో విద్యార్థుల అభ్యున్నతికి, విద్యావ్యవస్థ పనితీరుకు ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. నిధులు మంజూరు చేసిన శిల్పా మిత్రబృందానికి, ఎమెల్యే శిల్పా కు అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ముచ్చట్ల మల్లికార్జునస్వామి ఆలయానికి ఆర్థిక మంత్రి బుగ్గన పాదయాత్ర

బేతంచెర్ల,నవంబర్7,ప్రభాతవార్త: మండల పరిధిలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ ముచ్చట్ల మల్లికార్జునస్వామి ఆలయానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సోమవారం పాదయాత్రతో చేరుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎంతో ప్రసిద్ధి చెందినప్పటికి ఆలయానికి సరైన రహదారిలేకపోవడంతో ఇటీవల ప్రత్యేక చొరవ తీసుకుని రూ.3కోట్లతో రహదారి ఆర్థిక మంత్రి మంజూరు చేయించడం జరిగింది.హెచ్ కొట్టాల బస్‌స్టేజి నుండి ముచ్చట్ల దేవాలయం వరకు వేసిన రహదారి పై పాదయాత్ర చేపట్టి ఆర్థిక మంత్రి ఆలయం వద్ద రహదారిని ప్రారంభించారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు ,ప్రత్యేక పూజలు నిర్వహించారు.మద్దిలేటిస్వామి ఈవో పాండురంగారెడ్డి,వేదపండితులు ముచ్చట్ల మల్లికార్జునస్వామి ఆలయ ఈవో మద్దిలేటి,అర్చకులు ఆర్థిక మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,ఆర్ఎస్ రంగాపురం సర్పంచ్ గుమ్మగాళ్ల రాజు,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి,ఆలయ నిర్వాహకులు ఆర్ఎస్ రంగాపురం మోహన్‌రెడ్డి,పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటన వాయిదా

కర్నూలు న్యూసిటి, నవంబరు 07, ప్రభాతవార్తః కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 11,12 తేదిల్లో నిర్వహించనున్న పర్యటన వాయిదా పడిందని కర్నూలు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. పర్యటన వాయిదా పడడానికి ముఖ్యకారణం పార్టీ అధినేత పర్యటన మూడు రోజుల పాటు మూడు అసెబ్లీ నియోజకవర్గాల్లో మూడు నియోజకవర్గాల రివ్యూ సమావేశాలు నిర్వహించనున్న కారణంగా ప్రస్తుతం నిర్ణయించుకున్న తేదిల్లో మార్పు చేయాల్సి వచ్చిందని తదుపరి తేదిలు ఖరారు చేసిన తరువాత సమాచారం తెలియజేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

నగరవనాన్ని సందర్శించండి : జిల్లా కలెక్టర్

గార్గేయ పురం సమీపంలోని నగరవనాన్ని సందర్శించిన కలెక్టర్ పి కోటేశ్వరరావు

కర్నూలు, నవంబర్ 7, ప్రభాతవార్త : గార్గేయపురం సమీపంలో ఆహ్లాదకరంగా ఉన్న నగరవనాన్ని సందర్శించాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు కర్నూలు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం కర్నూలు రూరల్ మండలం, గార్గేయ పురానికి సమీపంలో ఉన్న నగరవనాన్ని అటవీ సంరక్షణ అధికారి పి రామకృష్ణతో కలిసి కలెక్టర్, జిల్లా అధికారులు సందర్శించారు. నగరవనంలోని పిల్లిగుండు ప్రదేశం, యోగా శిక్షణ కేంద్రం, వాచ్ టవర్, పిల్లల ఆటస్థలం, ఐదు కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్, ఏపీ టూరిజం బోటింగ్, నేచర్ ఇంటర్ప్రిటేషన్ సెంటర్, ప్రకృతి వనాలను కలెక్టర్, అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా అటవీ వృక్షాలు నారేపి, సోమి, నీరుద్ధి తదితర వృక్షాలు, వివిధ రకాల అటవీ జంతువులు,, పక్షుల వివరాలను జిల్లా అటవీశాఖ అధికారి శివశంకర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. నగర వనం పచ్చని చెట్లతో ఆహ్లాద కరమైన వాతావరణం కలిగి ఉందని, పిల్లలకు, పెద్దలకు కూడా నగర వనం సందర్శన మంచి అనుభూతి కలిగిస్తుందని, నగర ప్రజలు సందర్శించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నగర వనాన్ని నిర్వహిస్తున్న అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. డిఆర్ఓ నాగేశ్వరరావు డీఎఫ్ఓ శివశంకర్ రెడ్డి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సూర్యచంద్రరాజు శ్రీనివాస్ గౌడ్ లతోపాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి - ధర్మారం సుబ్బారెడ్డి

బేతంచెర్ల,నవంబర్7,ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి కోరారు.సోమవారం పట్టణంలోని 2వ వార్డు నాయకులు రవీంద్రనాయక్,కె.వి.సుబ్బారెడ్డి,మండల కన్వీనర్ యల్ల నాగయ్య ఆధ్వర్యంలో చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ధర్మారం సుబ్బారెడ్డి ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో జరుగుతున్న అరాచకం,ప్రజల పై ప్రభుత్వం విధిస్తున్న పన్నుల భారం,విధ్వంసకాండను వివరించారు.వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలసల రామకృష్ణ,టైలర్ రాముడు,టీడీపీ నాయకులు తిరుమలేష్ చౌదరి,ఆవుల రామకృష్ణ,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నన్ను నాభర్తను రూ.50 లక్షలు డబ్బులు ఇవ్వాలని బెదిరింపు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

నంద్యాల క్రైం, నవంబరు 07, ప్రభాతవార్తః నన్ను నాభర్తను రూ.50 లక్షలు డబ్బులివ్వాలని లేదంటే విడియోలు, యూట్యూబ్‌లో అప్లోడ్ చేస్తానని బెదిరింపులకు గురిచేస్తున్నాడని పసులతాండ గ్రామానికి చెందిన పద్మాబాయి జిల్లా ఎస్పీకి ఫిర్యాదుచేసింది. ప్రతిసోమవారం జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రకాశం జిల్లా పామూరు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణరెడ్డి, నందికోట్కూరుకు చెందిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి అవుట్‌సోర్సింగ్ సర్వీసుల్లో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేశారని జిల్లా ఎస్పీ ముందు వాపోయారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 70 ఫిర్యాదులు ఎస్పీ స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి స్పందనకు వివిధ సమస్యలతో కూడిన ఫిర్యాదులు అందాయి. నేరుగా ఫిర్యాదుదారునితో మాట్లాడిన ఆయన సంబంధిత అధికారులతో ఫిర్యాదుదారుని సమస్యను సత్వరమే పరిష్కరించాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజుపాలెం మండలం కోటపాడు గ్రామానికి చెందిన పూజ్య నారాయణ నుంచి ట్రాక్టరు ట్రాలీని యేసన్న కొన్నాడు. కొర్రపాడు గ్రామానికి చెందిన గోపాల్, రాముడు అనే వ్యక్తులు ట్రాక్టరు తీసుకుపోయారు. ఎందుకు నా ట్రాక్టరును తీసుకుపోయారని పలుమార్లు అడగ్గా పూజ్య నారాయణ కొడుకు అప్పు ఉన్నందున తీసుకుపోయామని చెప్పారు. నా ట్రాక్టరు ట్రాలీని వారి నుంచి ఇప్పించాలని యేసన్న జిల్లా ఎస్పీ ముందు మొరపెట్టుకున్నారు. ఫ్లిప్ కార్డుపే లెటర్ ద్వారా నా మొబైల్ నుండి నాకు తెలియకుండా రూ.46 వేల విలువగల ఫోన్ డెలివరీ చేసుకొని నన్ను మోసం చేశారని నంద్యాల పట్టణానికి చెందిన మురళీకృష్ణ ప్రసాద్ ఫిర్యాదు చేశారు. చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న తక్షణ పరిష్కారం చూపించాలని సూచించారు. ఫిర్యాదులు మరోమారు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో నంద్యాల సబ్‌డివిజన్ పోలీస్ అధికారి మహేశ్వర్‌రెడ్డి, ఎస్ఐ కల్పన సిబ్బంది ఉన్నారు.

స్పందన సమస్యలను పరిష్కరించాలి - కలెక్టర్ కోటేశ్వరరావు

కర్నూలు, నవంబర్ 7, ప్రభాతవార్త : ప్రజలు సంతృప్తి చెందేలా స్పందన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన సమస్యలు 10 రీ ఓపన్ అయ్యాయని, పంచాయతీ రాజ్ శాఖ కు సంబంధించి 4, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు కు సంబంధించి 2, రెవెన్యూ శాఖ, మున్సిపల్ పరిపాలన, సెబ్, గ్రామ వార్డ్ సచివాలయాలకు సంబంధించి ఒక్కొక్కటి చొప్పున రీఓపెన్ అయ్యాయని, ఆయా శాఖల అధికారులు ఈ రోజు సాయంత్రం లోపు వీటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. స్పందన అర్జీ కి సంబంధించి ఎండార్స్మెంట్ స్పష్టంగా లేనందువల్ల, ఫోటోలు అప్లోడ్ చేయక పోవడం వల్ల రీఓపెన్ అవుతున్నాయని, ఎండార్స్మెంట్ స్పష్టంగా ఉండాలని, సమస్య పరిష్కారం గురించి దరఖాస్తుదారునితో మాట్లాడి, ఆ ఫోటో అప్లోడ్ చేయాలని, జిల్లా అధికారులు స్పందన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు..సచివాలయాలను తనిఖీ చేయాలి.

ఎంపీడీవోలు ప్రతివారం 10 సచివాలయాలను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..గత ఐదు నెలల్లో ఎంపీడీవోలు ఎన్ని సచివాలయాలను తనిఖీ చేశారో తనకు నివేదిక పంపాలని జెడ్పీ సీఈవో నాసర రెడ్డిని ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసెస్ కింద 24 శాతం మాత్రమే సేవలు అందుతున్నాయని, ఎందుకు అంత తక్కువగా సేవలు అందుతున్నాయి విశ్లేషించాలని డిఆర్ఓ నాగేశ్వరరావును ఆదేశించారు. మ్యారేజ్ సర్టిఫికెట్స్ పెండింగ్ లేకుండా గడువులోపు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు కన్సిస్టెంట్ రిటన్స్ యాప్ కింద నమోదు చేసిన పాఠశాలల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈఓ రంగారెడ్డిని ఆదేశించారు.. మండల స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులు మండలాలకు వెళ్ళినప్పుడు అక్కడ స్కూల్స్ ను సందర్శించి మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

వార్తప్రభావం..! ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మ్యాథ్స్ లెక్చరర్ వచ్చాడు..

పత్తికొండ,నవంబరు 7,ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అకాడమిక్ ఇయర్ ప్రారంభమైనప్పటి నుండి మ్యాథ్స్ లెక్చరర్ లేక విద్యార్థులు అవస్థలు పడుతుండడంతో ఈ నెల 1వ తేదీన వార్త పత్రికలో (జూ.కళాశాలలో మ్యాథ్స్ లెక్చరర్ లేక విద్యార్థులు అవస్థలు) అనే శీర్షిక ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. ఇందుకు స్పందించిన అధికారులు గూడూరులో పనిచేస్తున్న మ్యాథ్స్ లెక్చరర్ మారెన్నను పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ చేశారు. ఇందులో భాగంగా సోమవారం మారెన్న విధుల్లో చేరారు. కళాశాలకు మ్యాథ్స్ లెక్చరర్ రావడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులకు జీతాలు రాక ఇక్కట్లు

పగిడ్యాల, నవంబరు 7,ప్రభాతవార్త : పగిడ్యాలలోని ఎపి. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీతాలు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామనీ సోమవారం సాయంత్రం అవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 7రోజులు కావస్తున్నా జీతాలు రాకపోవడంతో అర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 36 ఎపి.మోడల్ స్కూల్స్ ఉన్నాయనీ ఎపి.మోడల్‌స్కూల్స్‌లో పనిచేసే ఉపాధ్యాయులకు ఎవ్వరికి కూడాను జీతాలు రాకపోవడంతో సతమతమైపోతున్నారన్నారు. 1,2,వతేదీలలో జీతాలు వచ్చేవనీ అయితే 7రోజులు కావస్తున్నా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల కుటుంభాల అర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకుని జీతాలు మంజూరు చేయాలనీ ఎపి. మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు కోరారు.

రాయలసీమ విశ్వవిద్యాలయం విద్యార్థిని యూజీసి నెట్ ఉత్తీర్ణత

కర్నూలు విద్య, నవంబరు 07, ప్రభాతవార్తః రాయలసీమ విశ్వవిద్యాలయం ఆచార్య ఎ ఆనందరావు యూజిసి నెట్ ఉత్తీర్ణత సాధించిన ప్రవళ్లికను అభినందించారు. తెలుగు విభాగంలో ఎం ఎ తెలుగు రెండవ సంవత్సరం (2020-22) పూర్తి చేసుకున్న మంగి ప్రవళ్లిక శనివారం విడుదలైన యూజీసి నెట్ ఉత్తీర్ణత సాధించింది. తెలుగు విభాగంలో నాల్గవ సెమిస్టర్ పూర్తి చేసుకున్న ప్రవళ్లిక మొదటి ప్రయత్నంతోనే సహాయ ఆచార్యురాలిగా అర్హత సాధించారని తెలిపారు.

విద్యార్థి జీవితం కీలకం

విద్యార్థుల సమావేశంలో సిఐ ప్రభాకర్‌రెడ్డి

నంద్యాల విద్య, నవంబరు 07, ప్రభాతవార్తః విద్యార్థి జీవితం చాలకీలకమని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధోరించాలంటే క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు నైతిక విలువలు చాల అవసరమని నంద్యాల పట్టణ టూటౌన్ సిఐ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల నూనెపల్లెలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎవిఎస్ చలపతి అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఉమేష్‌చంద్ర ఐపిఎస్ వంటి వారిని అదర్శంగా తీసుకొని జీవితాలను సక్రమమైన దారిలో ప్రతిఒక్కరు పయనించేలా కష్టపడాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని నైతిక విలువలు చాల ముఖ్యమని పేర్కొన్నారు. మంచిస్నేహితులతో సహవాసం చేయాలని, చేడు సహవాసాలు, చేడు అలవాట్లు మీ వయసును ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ వాడకం ద్వారా విద్యార్థులు తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని మంచిని గ్రహించాలని, చేడును విసర్జించాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలుచేరుకోవా లని, కష్టపడి ఇష్టంతో చదవాలని సూచించారు. మంచినడవ డికతో తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరుతేవాలని వారు కోరారు. కార్యక్రమంలో పిడి భరత్‌రెడ్డి, శేషు, అయూ బ్‌ఖాన్, రాజ్‌కుమార్, శరీష్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభావం
సమస్య పరిష్కారానికి చర్యలు

వార్తా దినపత్రికలో వచ్చిన వచ్చిన కథనాన్ని చదువుతున్న తహసీల్దార్

తీసుక్కుంటాం : తహసీల్దార్

మిడుతూరు, నవంబర్07, ప్రభాతవార్త ; మండలకేంద్రమైన మిడుతూరులో సోమవారం విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంపై సీపీఎం మండల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. 'విద్యుత్ తీగలు మృత్యు పాశాలు' అనే శీర్షిక వార్తా దినపత్రికలో ప్రచురితమ య్యింది. సీపీఎం మండల నాయకులు ఓబులేసు, లింగస్వామి ప్రజలతో కడ్డీలు తేలిన సిమెంట్ విద్యుత్ స్తంభం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వార్తా దినపత్రికలో ప్రచురితమైన వార్తా పేపర్‌ను తహసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ మీరు నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తెలియజేసి, సమస్యల పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. విద్యుత్ తీగలు స్తంభాల వల్ల ప్రమాదం జరగకుండా విద్యుత్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ఆత్మహత్య యత్నం చేసుకున్న గర్భిణీ క్రోల్తుకోలేక మృతి

వెల్దుర్తి,నవంబర్7,ప్రభాతవార్త : మండలంలోని బోగోలు గ్రామపంచాయతీ మజారా గ్రామమైన గువ్వలకుంట్లకు చెందిన గర్భిణీ కురువ దేవరింటి కుమారి (20)ఆత్మహత్యాయత్నంకు పాల్పడి వైద్యసేవలు పొందు తూ కోలుకోలేక మరణించినసంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం జలదుర్గంకు చెందిన కురువ వెంకటరాముడు,లక్ష్మీదేవి దంపతుల కుమార్తె అయిన కురువ దేవరింటి కుమారికి వెల్దుర్తి మండలం గువ్వలకుంట్లకు చెందిన ఆనంద్‌తో 8 నెలల క్రితం వివాహం జరిపించారు. అయితే ఆమె ప్రస్తుతం 5 నెలల గర్భిణీ కాగా ఆమె తల్లి ఈనెల 2న కాన్పుకై పుట్టింటికి పిలుచుకుపోయేందుకు గువ్వలకుంట్లకు వెళ్లి కూతురిని పిలువగా తాను పుట్టింటికి రానని ఇంట్లోని బాత్ రూంలోకి వెళ్లి గడ్డిమందు త్రాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను కర్నూలు ప్రభుత్వ ఆసుప త్రికి తరలించారు. త్వరగా కోలుకోవాలని ప్రైవేట్ వైద్యశాలకు తరలించి మరలా ప్రభుత్వఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యసేవలు పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందినట్లు ఆమె తల్లి ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

కళ్యాణం కమనీయం...

– అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి కళ్యాణం

గడివేముల, నవంబర్07, ప్రభాతవార్త ; మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలోని దుర్గాభోగేశ్వరంలో సోమవారం నాడు భోగభాగ్యాలను ప్రసాదించే దుర్గా సమేత భోగేశ్వరుడి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేళతాళాల నడుమ భక్తుల భక్తి పారవశ్యంతో, వేదమంత్రోచ్చరణలతో ఆయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గడివేముల ప్రధాన అర్చకులు కొందూరి ఆదినారాయణ శర్మలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి వారి కళ్యాణం, ధూప దీప నైవేద్యం, మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయంలోని పంచామృత కోనేరులో స్నానం ఆచరించి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయసింహారెడ్డి దంపతులు, జేఎస్‌డబ్ల్యూ సాంబశివరావు దంపతులు, ఆలయ చైర్మన్ రాచమల్లు గోపాలయ్య దంపతులు, ధర్మకర్తల మండలి వెంకటరమణ దంపతులు, సుశీలమ్మ, మంజుల, సరోజమ్మ నాగేశ్వరరెడ్డి, సత్యరెడ్డి, మధు, ఆలయ సిబ్బంది రమణ పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆలయ చైర్మన్ మరియు ధర్మకర్త మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే గడివేముల ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య సత్రం, కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు అన్నదానం నిర్వహించారు.

భారీగా తగ్గిన శనగ సాగు ఇతర పంటలపై అసక్తి

కోవెలకుంట్ల,నవంబరు 7,ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లా అయిన కర్నూలు, నంద్యాల జిల్లాల్లో శనగ సాగు బారీగా తగ్గింది. గతంలోఒక్క కోవెలకుంట్ల సబ్ డివిజన్‌లోనే 70వేలహెక్టార్ల సాగు చేసే రైతులు ఈ సారి 30వేలహెక్టార్లు మాత్రమే సాగు చేశారని తెలుస్తోంది. మన ఉమ్మడి జిల్లాలో రబీ సీజన్‌లో శనగ సాగు పెట్టింది. ఇక్కడ పడించే శనగలకు దక్షణ బారత దేశములో చాలా గిరాకి ఉండేది ముఖ్యంగా కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఈ పంటను రైతులు అదికముగా సాగు చేస్తారు. ఇక్కడ పండించి పంటను మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేయడము జరిగేది. కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్ ఉన్న కోవెలకుంట్ల, సంజామల, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, అవుకు దొర్నిపాడు అలాగే నంద్యాల నియోజక వర్గంలోని గోస్పాడు, నంద్యాల మండలాల్లో కూడా అదికంగా సాగు చేసేవారు. అలాగే నందికోట్కూరు జూపాడుబంగ్లా, మిడుతూరు, అత్మకూరు, వెలుగోడు, బనవాసి, ప్రాంతాల్లో అదికముగ రబీ సీజన్‌లో ఈ పంటను సాగు చేసేవారు అయితే గత రెండు సంవత్సరాలు నుండి పంటలు సరిగా పండక అలాగే పండించిన పంటకు గిట్టుబాటు దర లేక పోవడముతో రైతులు చాలా చికిపోయారు. గత ఏడాది సెప్టెంబరు మాసములో రైతులు పంటను సాగు చేశారు. డివంబరు చివరి వరకు శనగ పంట చాలా అద్భుతముగా ఉండేది అయితే ఉన్నంటుడి డిశంబరు చివరి వారములో తుఫాన్ రావడము రైతులు నిలువునా కృంగారు. తుఫాన్ రాక మునుపు ఎకరాని 10 బస్తాలు దిగుబడి వస్తుందని అశతో ఉన్న రైతుల నోట్లో తుఫాన్ మట్టి కొట్టింది, దీనితో ఎకరానికి ఒకటి, రెండు బస్తాల దిగుబడి రావడము రైతులు నిలువెల్లునా కృంగిపోయారు మునుపటి ఏడాది కూడా అదే సమయంలో తుఫాన్ దెబ్బ తగిలిన కాస్త దిగుబడి రావడము జరిగింది. దీనితో ప్రభుత్వం శనగలకు మద్దత్తు దర ఇస్తుందని అశతో రైతులు అరకొరగా పండించిన దాన్యము వేర్‌హౌస్‌ల్లో దాచారు. కాని ప్రభుత్వం రైతులకు అశ చూపింది కాని ఎలాంటి మద్దత్తు ధర కాని ధర నిది కాని ఏర్పాటు చేయలేదు. అయితే గత ఏడాది పూర్తిగా దిగుబడి తగ్గడముతో రైతులు గిడ్డంగులకు బాడుగ కట్టలేక రూ 4000, 4500, చివరకు 4800లకే రెండు సంవత్సరాలకు సంబందించిన శనగలకు బాడుగ చెల్లించ లేకనే అరకొర దరకు విక్రయించారు. దీనితో ఈ ఏడాది రైతులు రబీలోనే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించారు. దీనికి తోడు విత్తన సమయంలో ప్రభుత్వం రాయితీతో అందించే శనగల ధర బారీగా ఉండటముతో పాటు రాయితీని కూడా తగ్గించడము జరిగింది. మార్కెట్ శనగలు ధర క్వింటాలుకు 4600ఉంటే ప్రభుత్వం రాయితీతో 6000పైగా విక్రయించింది. దీనికి తోడు గతంలో 33శాతము రాయితీ ఇచ్చే ప్రభుత్వం రాయితీని 25శాతమునకు తగ్గించడము దీనితో రైతులు శనగ పంట సాగును 50శాతము తగ్గించారు. దీనితో కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్ పరిదిలో 70వేలహెక్టార్లు సాగు చేసే రైతులు ఈ సారి ఏకంగా 30వేల హెక్టార్ల వరకు మాత్రమే సాగు చేశారనే తెలుస్తోంది.

నాడు నేడు పనుల నత్తనడకనపై
కలెక్టరు ఆగ్రహం

విడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు, డిఇఓ

నంద్యాల విద్య, నవంబరు 07, ప్రభాతవార్తః రెండవ దశ మనబడి నాడు నేడు పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికారుల సమన్వయ లోపంతో నత్తనడకన పనులు సాగుతుం డడంతో జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో రెండవ దశ మనబడి నాడు నేడు పనుల పురోగతిపై ఎంఇఓలు, సిఆర్‌పిలు, సమగ్ర ఇంజనీర్లతో కలెక్టరు సమీక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ పిఆర్ఎస్ఇ రాంమోహన్, సెక్టోరియల్ అధికారి లలితా, ఐసిడిఎస్ పిడి లీలావతి, సమగ్ర శిక్షాధికారులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 959 పాఠశాల లు, 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాడు నేడు పనులు నత్తనడకన నడుస్తున్నా యన్నారు. ఎక్కడైనా నిర్మాణ పనుల్లో సిమెంటు కొరత ఏర్పడితే సమీప పాఠశాల నుంచి లోన్ బేసిస్‌పై సేకరించుకోవాలని కలెక్టరు సూచించారు. సిఆర్‌పిలు, ఎజేన్సీలు, ఎంఇఓలు, హెచ్ఎంల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అందు వల్ల ప్రగతి కనబడడం లేదని పేర్కొన్నారు. సిమెంటు లేదు, ఇసుక లేదు అని కుంటి సాకులు చెబుతూ అందరు ఒకేరీతిగా సమాధానాలు చెప్పడం తప్పా శ్రద్ధ చూపడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని పాఠశాలలకు ప్రహరీగోడలు, టాయిలెట్లు మంజూరైనప్పటికి నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభిం చలదేని ఎంఇఓలను కలెక్టరు ప్రశ్నించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనలను నాణ్యత చూడాలన్నారు. ఎప్పటికప్పుడు ఖర్చుల వివరాల బిల్లులను అంతర్జాలంలో నమోదుచేయాలన్నా రు. నాడు నేడు పనుల పురోగతిలో ఎంఇఓలు, సిఆర్‌పిలు అలసత్వం వీడి పురోగతిపై దృష్టిసారించాలని సూచించా రు. ఇంజనీరింగ్ అధికారులు హెచ్ఎంలతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని అదేశించారు.

పనిచేయని విడియోసెట్లు – అవస్థల్లో హెచ్ఎంలుః జిల్లా వ్యాప ్తంగా నాడు నేడు పనులపై విడియోకాన్ఫరెన్స్ కలెక్టరు నిర్వహించడంతో 29 మండలాల్లోని ఎంఇఓలు, హెచ్ఎంలు అలర్టు అయ్యారు. అయితే కొన్ని మండలాల్లో విడియోసెట్లు పనిచేయకపోవడం విశేషం. బండిఆత్మకూరు మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో విడియోసెట్ పనిచేయకపోవడంతో నంద్యాలకు వచ్చారు. నందా య్యల్లో తహశీల్దార్ కార్యాలయంలో కూడ లోపల స్థలం లేకపోవడంతో చాల మంది హెచ్ఎంలు బయటనిలబడ్డారు. అధికారులు హడావిడిగా ఏర్పాటుచేసి విడియోకాన్ఫరెన్స్‌కు అధిక సంఖ్యలో అధికారులు, హెచ్ఎంలు హాజరయినప్పటికి వారికి ఎలాంటి వసతులు కల్పించకపోవడం విశేషం.

అమ్మ.. జగనన్న సంక్షేమ పథకాలు అందాయా

పథకాలు వివరిస్తున్న ఎమ్మేల్యే

నందికొట్కూరు,నవంబర్ 7,ప్రభాతవార్త: అమ్మ, అక్కా జగనన్న అంధిస్తున్న సంక్షేమ పథకాలు మీకు అందాయా అంటూ శాసనసభ్యులు తోగూరు ఆర్థర్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో ఎమ్మేల్యేకు స్తానికులు అడుగు అడుగున పూలు చల్లుతు సర్పంచ్ కొంగర నవీన్, ఉపసర్పంచ్ బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఎమ్మేల్యే ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు మంజూరు అయిన సంక్షేమ పథకాలు వివరించి ఇంకా రెండేళ్ళలో పథకాలు వస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారించేందుకు ఎక్కడ లేని విధంగా సి.యం. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా సమస్య లు తెలుసుకునేందుకు మొత్తం అధికార యంత్రాంగాన్ని మీ వద్దకు వచ్చేలా చేశారని కావున మీ సమస్యలు తెలుపండి తగు చర్యలు తీసుకొని పరిష్కారిస్తారని ఆయన తెలిపారు. గతంలో పించన్లు తీసుకునే వృద్దులు, వికలాంగులు డబ్బులు తీసుకునేందుకు గ్రామ పంచాయితీల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదని నేడు సి.యం. వాలెంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి తెల్లవారక ముందే మీకు పించన్ డబ్బులు అందేలా మన ప్రభుత్వం చేస్తున్నదన్నారు. నాగటూరు ఎత్తిపోతల పథకం మరమ్మత్తుల పనులు వెంటనే పూర్తి చేసి పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు పి,వెంకటేశ్వర్లు ఎమ్మేల్యేకు వినతి పరతం అందజేశారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ.శోభారాణి, ఈఓఆర్డీ సుబ్రమణ ్యంశర్మ, డిప్యూటి తహాసిల్దార్ పద్మావతి, పి.ఆర్.ఎ.ఇ. ప్రతాపరెడ్డి, విద్యుత్ ఏ.ఇ.రామునాయక్, సి.ఐ. విజయబాస్కర్, రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, గృహా నిర్మాణ సంస్థ డైరెక్టర్ రమాదేవి, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య,వివిధ శాఖలకు చెందన అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో వాల్మీకి ప్రజలంతా వైకాపా
ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారు

మాట్లాడుతున్న తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ

ఆలూరు,నవంబరు 7,ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో వాల్మీకి ప్రజలంతా వైకాపా ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. సోమవారం పట్టణంలో తెదేపా వాల్మీకి బోయసాధిరిక జిల్లా కన్వినర్ భాస్కర్‌నాయుడు ఆద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వాల్మీకులపై కపటప్రేమ చూపిస్తూ ఏకసభ్య కమీషన్ ఏర్పాటు చేస్తూ 52వ జీఓ చేయడం జరిగిందని 2019 ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి వాల్మీకులనుద్దేశించి మా ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటి అసెంబ్లీలో వాల్మీకులను ఎస్‌టిలో చేరుస్తూ తీర్మాణం చేస్తామన్నారు. మూడేన్నరేళ్లు పూర్తయిన తర్వాత కొత్త జీఓను ఏర్పాటు చేసి వాల్మీకులను మరొక్కసారి మోసం చేస్తున్నాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2017లో సత్యపాల్ కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్రంలో వాల్మీకుల స్థితిగతులను అధ్యయనం చేసి వాల్మీకులు ఎస్‌టిలుగా అర్హులని శాసనసభ విధాన సమావేశాల్లో వాల్మీకులను ఎస్‌టిలుగా చేస్తూ తీర్మాణం చేసి కేంద్రప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వంలో 23మంది పార్లమెంట్ సభ్యులున్నారని వారి ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సింది పోయి మరలా వాల్మీకులను మోసం చేస్తున్నాడంటూ మండిపడ్డారు. వాల్మీకుల సమస్యలు గల్లీ నుండి ఢిల్లీ దాక తీసుకెళ్లిన ఘనత ఒక్క చంద్రబాబునాయుడుదేన్నారు. అనంతరం జీఓ కాపీలను వారు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సాధికారిత కమిటీ రాష్ట్ర నాయకులు అరికల్ రామకృష్ణ,తెదేపా రాష్ట్ర నాయకులు నారాయణ,నెట్టెప్ప, జిల్లా నాయకులు నరసప్ప,గూళ ్యం నాగరాజు,సోమశేఖర్‌నాయుడు,సురేం ద్ర, వెంకన్న,ఎల్లప్ప,మండల కన్వినర్ అశోక్,కార్యదర్శి బొగ్గరాముడు,పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్,లక్ష్మీపతి,ఉరుకుందు, రాజశేఖర్,శివ,కొమ్ము రామాంజినేయులు, గూళ్యం రామాంజినేయులు,బొరుగుల శివ,బోగుల శివ తదితరులున్నారు.

స్పందనతో సమస్యలు పరిష్కారం : జిల్లా ఎస్పీ
స్పందన కార్యక్రమానికి 101 ఫిర్యాదులు....

కర్నూలు క్రైమ్ నవంబర్,07,ప్రభాతవార్త ః స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యా దుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 101 ఫర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని కర్నూలులో ఒక కోచింగ్ సెంటర్ ఫ్యాకల్టీ ఫారెస్టు డిపార్టుమెంట్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశాడని బనగానపల్లెకు చెందిన మనోజ్ ఫిర్యాదు చేశారు. చెన్నై రాణిపేట నుండి సన్ ఫ్లవర్ ఆయిల్ పామ్ ఆయిల్ డీలర్ రేటుకే ఇప్పిస్తామని కొందరు వ్యక్తులు డబ్బులు తీసుకోని కల్తీ ఆయాల్ పంపిచి నన్ను మోసం చేశారని కర్నూలు వ్యాపారి చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ స్పెషల్ బ్రించ్ డిఎస్పీ యుగంధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పుట్టినరోజు వేడుకలు

ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్తున్న మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డితో జడ్పీటిసి సుంకన్న,నాయకులు

వెల్దుర్తి,నవంబర్7,ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలో సోమవారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పుట్టినరోజు వేడుకలు వైకాపా నాయకులు,కార్యకర్తలు,దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని చెరుకులపాడు గ్రామం ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే శ్రీదేవిని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న వైకాపా నాయకులు,కార్యకర్తలతో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు పూలబోకెను అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్‌ను కట్ చేయించారు. శ్రీదేవమ్మా చల్లగా ఉండమ్మా అన్నారు. అనంతరం బొమ్మనరవిరెడ్డి మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న కంగాటిశ్రీదేవి కలకాలం సుఖసంతోషాలతో జీవనం సాగిస్తూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఆమె దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజల పక్షాన నిలుస్తూ అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. అదేవిధంగా పత్తికొండ వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్,పత్తికొండ నియోజకవర్గ సోషల్ మీడియా కో–కన్వీనర్ జి.యస్.ఆరిఫ్ పత్తికొండకు వెళ్లి ఎమ్మెల్యే శ్రీదేవికి పూలబోకె అందించి పుట్టినరోజు కేక్‌ను ఆమెతో కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్కాపురంశంకర్‌రెడ్డి,పుల్లగుమ్మినాగార్జునరెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి,నర్సాపురం క్రిష్ణారెడ్డి,వెంకటనాయుడు,జియస్.ఆరిఫ్, మహేష్ నాయుడు,హఫీజ్,సీతారామయ్య,శేఖర్‌చౌదరి,కేశవ,మండల అధికారులు,ఆయా గ్రామాల వైకాపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

–చెరుకులపాడు శివాలయంలో ఎమ్మెల్యే శ్రీదేవి పూజలు కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం మండలంలోని చెరుకులపాడు గ్రామంలోని శివాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకమాసం పూజల ఫలాన్ని ప్రజలందరికి ఆ పరమశివుడు అందించాలని అందరు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎమ్మెల్యే కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక మంత్రి సమక్షంలో వైసీపీలోకి చేరిక

బేతంచెర్ల,నవంబర్7,ప్రభాతవార్త: పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన పలువురు మహిళలు,టీడీపీ కార్యకర్తలు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైసీపీలో చేరారు. అలాగే సిమెంట్‌నగర్‌కు చెందిన పలువురు ఆర్థిక మంత్రి బుగ్గన సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో తాము ఎన్నో రకాలుగా ప్రయోజనం పొందడం వల్లే వైసీపీలో చేరామని మహిళలు అన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి అండగా ఉంటామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి తదితరులు ఉన్నారు.

శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న పలువురు ప్రముఖులు

మంత్రి రోజాకు సాదర స్వాగతం పలుకుతున్న ఈఓ లవన్న

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్07,ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారం నాడు ఏపి రాష్ట్రా పర్యాటక,సాంస్కృతిక,క్రీడల మరియు యువజన సర్వీసులశాఖ మంత్రివర్యులు ఆర్కే రోజా బందు సమేతంగా,శ్రీశైలం నియేజకవర్గం శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డి కుటుంబ సమేతంగా,నెల్లూరు ఏంపి వెమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి దంపతులు ముగ్గురు ప్రముఖులు శ్రీశైలంకు మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు. కాగా వారికి ఆలయ రాజగోపురం వద్ద వారికి ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న,అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా సాదర స్వాగతం పలికారు. తదుపరి వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్థప్రసాదాలును అందించారు. తదుపరి దేవస్థానం ఈఓ లవన్న శేషవస్త్రలతో సత్కరించి,చిత్రపటంను భహుకరించి లడ్డూప్రసాదాలు అందజేసారు.

విజ్ఞాన కేంద్రాలుగా గ్రంధాలయాలు
– మంత్రి గుమ్మనూరు జయరాం

పోస్టర్లను విడుదల చేస్తున్న మంత్రి జయరాం

ఆలూరు,నవంబరు 7,ప్రభాతవార్త : విజ్ఞాన కేంద్రాలు గ్రంధాలయాలు అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోష్ ఆద్వర్యంలో మంత్రి గుమ్మనూరు జయరాం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వారోత్సవాలు ఈ నెల 14వ తే